809) ఆహిరి

ప॥ లక్ష్మీకల్యాణము లీలతో బాడే మిదే నేము। లక్ష్మీనారాయణులే లలనయు నీవును॥

చ॥ చూపులు చూపులు మీకు సూసకము బాసికము। పూపచన్నుగుబ్బ లివి బూజగుండలు।
తీపులమోవితేనెలు తీరని మధుపర్కము। దాపుగ బెండ్లి యాడరయ్య తగు దగు మీకును॥

చ॥ మాటలు మీకిద్దరికి మదనమంత్రములు। మేటితలబాలు మీలో మించు నవ్వులు।
గాటమైన పులకలు కప్పురపువసంతాలు। నీటున బెండ్లాడరయ్యా నెరవేరె మీకును॥

చ॥ కాగిలి కాగిలి మీకు కందువ పెండ్లి చవికె। పాగిన కోరికలే పావ కోళ్ళు।
ఆగిన శ్రీవేంకటేశ అలమేలుమంగా నీవు। వీగక పెండ్లాడడయ్య వేడు కాయ మీకును॥